క్లుప్తంగా

మహా అన్నాభిషేకానికి తరలిరావాలి

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం పట్టణ పరిధిలోని రైటర్‌బస్తీలోని శ్రీధర్మశాస్తా ఆలయంలో ఈ నెల 11న జరగనున్న మహా అన్నాభిషేకం పూజలకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఆలయ ప్రధాన కార్యదర్శి కన్నెగంటి కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆలయంలో మూడు రోజుల పాటు పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం అయ్యప్పస్వామి మహాభిషేకం, 10న మూలికాపు రత్తమ్మకు కుంకుమార్చన, 11న మహాఅన్నాభిషేకం, ఉయ్యాల సేవ, నగర సంకీర్తన వంటి పూజలను అత్యంత ఘనంగా చేస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

స్విమ్మింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ..

కొత్తగూడెంటౌన్: హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో ఇటీవలే జరిగిన తెలంగాణ సబ్ జూనియర్ వింటర్ స్విమ్మింగ్‌లో కొత్తగూడెంకు చెందిన మాన్విక్ 50 మీటర్ల్స్ బటర్ ఫ్లై విభాగంలో పతకం సాధించాడు. గురువారం పాల్వంచలోని నవభారత్‌లో 4 వ తరగతి చదువుతున్న బూడిదగడ్డకు చెందిన గంట మాన్విక్‌ను ప్రిన్సిపల్ ఎం.వి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ శ్యాముల్ రాంబాబు, శామంత్ సంధ్య అభినందించారు.

కలెక్టర్‌కు వినతి..



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లెందు: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టపోయ్యాయని పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతులను ఆదుకోవాలని గురువారం కలెక్టర్ ప్రియాంక అలకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేతికందిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లి రైతులు తీవ్ర మనోవేదనలో ఉన్నారని, ప్రభుత్వం గ్రామాలను యూనిట్‌గా తీసుకుని అధికారులతో సర్వే చేసి తగు విధంగా పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, గొని నాగేశ్వరరావు, ఎట్టి నర్సింహ్మారావు, కల్తీ వెంకటేశ్వర్లు, పోలారం సర్పంచ్ సరోజిని, మల్లిఖార్జున్‌రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఇల్లెందు: రెండురోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణంలో మార్పుల కారణంగా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు ఆదేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తోర్తి జాన్ ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ ఎం. మనోహర్, బి.అరుణ అందరికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భానుప్రసాద్, విలియం ప్రసాద్, లైబ్రరియన్ ఎండీ.ఖాసీం, ఏఎన్ఎం తార, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారంపై సంబురాలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

పాల్వంచ: రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంపై కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక పట్టణ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. బాణా సంచా కాల్చి సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయితా గంగాధర్, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఎ. జలీల్, కట్టా సోమయ్య, ఓలపల్లి రాంబాబు, లక్ష్మిరెడ్డి, సుజాత, వానపాకుల రాంబాబు, హుస్సేన్ నాయక్, సూర్యకిరణ్, ఇమ్మానియేల్, మధు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ టు పంచాయతీ

ఎదురుగడ్డ రోడ్డుపై నిలుస్తున్న 16వ వార్డులోని మురికినీరు

- రహదారిపై ఏర్పడ్డ పెద్ద గుంతలతో ప్రమాదాలు
- రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు
- అయినా టెండర్‌కు పిలవని వైనం



గుంతలు ఏర్పడి బురదమయంగా మారిన రోడ్డు

కొత్తగూడెంరూరల్: ఒక వైపు మున్సిపాలిటీ.. మరోవైపు పంచాయతీల నడుమ వివాదం సద్దుమణగకపోవడంతో, రోడ్డుపై మురికి నీరు నిలిచి నిత్యం ప్రమాదాలకు దారితీస్తోంది. కొత్తగూడెం మున్సిపాలిటీ 16 వార్డులోని మురికినీరు, లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ పంచాయతీలో తారు రోడ్డుపై నిలుస్తుంది. పంచాయతీలోని ప్రారంభంలోనే ఆర్‌అండ్‌బీ రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడి వాటి నిండా నీరు నిలువడంతో అటుగా ప్రయాణించే వాహనాలు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నాయి. కొంత కాలంగా ఇదే పరిస్థితులు ఉన్నాయి. కొత్తగూడెం పట్టణం నుంచి ఇల్లెందుకు ఎదురుగడ్డ రోడ్డు గుండా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి. కానీ రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడి మురికి నీరు నిల్వ ఉండటంతో వాహనచోదకులు తరుచూ పడుతూ గాయాల పాలవుతున్నారు.

మరింత కష్టం తెచ్చిన తుపాన్

రెండు రోజులుగా కురుస్తున్న తుపాన్ కారణంగా ఎదురుగడ్డ గుంతలు నిండా నీరు చేరడంతో వాహనచోదకులు రాకపోకలు కొనసాగించటం కష్టతరంగా మారింది. నాలుగేళ్ల మున్సిపాలిటీ నీరు ఎదురుగడ్డ పంచాయతీలోని ఆర్‌అండ్‌బీ రోడ్డుపైకి రావటంతో గుంతలు ఏర్పడి, మురినీరు నిల్వ ఉండటంతో, నిత్యం ప్రమాదం జరుగుతున్నాయి.

ఆరు నెలల క్రితం వివాదం..

రోడ్డు సమస్యపై ఆరు నెలల క్రితం ఎదురుగడ్డ పంచాయతీ సర్పంచ్ కవిత ఎదురుగడ్డ పంచాయతీలోని గుంతల వద్ద ట్రాక్టర్ పెట్టి ధర్నా చేపట్టారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 16 వార్డు కౌన్సిలర్ రాజకుమార్, మాచర్ల శ్రీనివాస్ అక్కడి చేరుకోగా 16 వార్డులోని మురికినీరు ఎదురుగడ్డ పంచాయతీలోని రోడ్డుపై ఆగటంతో రోడ్డంతా గుంతలు ఏర్పడ్డాయని సర్పంచ్ కవిత, కౌన్సిలర్ రాజకుమారి, శ్రీనివాస్‌కు తెలిపారు. వారు వెంటనే మున్సిపల్ కమిషనర్ అక్కడికి పిలిచి ఈ సమస్యను పరిష్కరించాలని కోరగా వెంటనే మున్సిపల్ అధికారులు రెండు కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించారు. ఈ నిధులతో పాత పోలీసు స్టేషన్ నుంచి మున్సిపాలిటీ చివరి లైన్ వరకు రోడ్డు నిర్మాణం చేసి, డ్రెయినేజీలు నిర్మాణం చేయాల్సి ఉంది. ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్ పిలువకపోవడంతో, ఈ పనులు ప్రారంభానికి నోచుకోలేదు.

యథాతదంగా సమస్య..

ఆర్‌అండ్‌బీ అధికారులు రూ.2 కోట్లతో నిర్మాణం చేపట్టే రోడ్డుకు టెండర్ ఇప్పటి వరకు పిలువలేదు. దీంతో ఎదురుగడ్డ పంచాయతీలోని తారు రోడ్డు సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే విధంగా ఉంది. నిత్యం వాహనాలు రాకపోకలు కొనసాగుతుంటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

సమస్య పరిష్కరించటంలేదు..



పంచాయతీలో తారు రోడ్డుపై, మున్సిపాలిటీలోని మురికి నీరు రావటంతో ఆర్‌అండ్‌బి రోడ్డు మీద నిల్వవటం వల్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నీరు నిల్వ ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈవిషయం కలెక్టర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. ఈ రోడ్డంతా అస్తవ్యస్తంగా తయారయింది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

– బానోతు కవిత, సర్పంచ్, ఎదురుగడ్డ పంచాయతీ

రూ.2 కోట్లు మంజూరయ్యాయి..



మున్సిపాలిటీ మురికి నీరు ఎదురుగడ్డ పంచాయితీలోని రోడ్డుపై నిల్వ ఉండకుండా మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.2కోట్లు కేటాయించారు. ఈ నిధుల ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులకు అప్పగించారు. టెండర్ పిలిస్తే పనులు ప్రారంభమవుతాయి. దీంతో ఎదురుగడ్డ రోడ్డుపై మురికి నీరు ఉండదు. వాహనచోదలకులకు ప్రమాదాలకు గురికాకుండా ఉంటుంది.

– మాచర్ల రాజకుమారి, 16 వార్డు కౌన్సిలర్

సింగరేణిని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడాలి



మాట్లాడుతున్న మాధవనాయక్

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థ గత ప్రభుత్వ నిర్వాహకం వలన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని, సంస్థలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు పి.మాధవ నాయక్ అన్నారు. గురువారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సింగరేణి మెయిన్ ఆస్పత్రిలో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌కో, జెన్కోల నుంచి రావాల్సిన బకాయిలను రాబట్టాలని, కొత్త గనుల కేటాయింపులో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నూతన బొగ్గు గనుల వేలంలో యాజమాన్యం పాల్గొనకుండా గనులు కేటాయింపు చేయించుకోలేక చేతిలో ఉన్నటు వంటి బొగ్గు గనుల్లో నిక్షేపాలు హరించుకపోతున్నాయన్నారు. వెంటనే దేశవ్యాప్తంగా చట్టబద్ధమైనటు వంటి బొగ్గు గనుల వేలంలో పాల్గొని, సింగరేణి నూతన బొగ్గు గనులను కేటాయింపు చేసుకొని విస్తరణకు సహకరించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఎంఎస్‌ను ఈసారి ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్‌కుమార్ కృష్టారెడ్డి, మొగిలిపాక రవి, ఏరియా ఉపాధ్యక్షుడు ఊట్ల గణేష్, టి.నరేంద్రబాబు, సంగం చందర్, లట్టి జగన్మోహన్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, అల్లి ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణ

టేకులపల్లి: టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో స్ట్రీట్ కాజ్ కేఎంఐటీ ఆధ్వర్యంలో మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా రాణించాలన్నదే స్వచ్ఛంధ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్జానా, మార్త, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

టేకులపల్లి: సైబర్ నేరాలపై అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోడు ఎస్సై బత్తిని రంజిత్ తెలిపారు. ఈ మేరకు గురువారం బోడు గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల కాలంలో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగ చేసుకుని వివిధ రకాలుగా గుర్తుతెలియని వారు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఏదైనా వస్తువు ఆర్డర్ చేకుండానే కొరియర్ ద్వారా రావడం, ఏటీఎం కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు తెలపాలని ఫోన్ వచ్చినప్పుడు జాగ్రత్త పడాలన్నారు. సైబర్ నేరానికి గురి అయితే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కూడా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భట్టిని కలిసిన నవీన్

టేకులపల్లి: తెలంగాణ ప్రభుత్వ డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన భట్టి విక్రమార్కను మండలానికి చెందిన భట్టి యువసేన అధ్యక్షుడు దంతోజు నవీన్‌కుమార్ గురువారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ మేరకు వెళ్లి భట్టిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

దెబ్బతిన్న లో లెవల్ వంతెన



వరద తాకిడికి కొట్టుకుపోయిన పెనుబల్లి వంతెన

చుంచుపల్లి: తుఫాన్ ప్రభావంతో అన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరద ప్రవాహానికి బుధవారం రాత్రి మండల పరిధిలోని పెనుబల్లి లో లెవల్ వంతెన పూర్తిగా నీట మునిగింది. వరద తాకిడికి లో లెవల్ వంతెన అప్రోచ్ కొంత భాగం కొట్టుకుపోయింది. అర్ధరాత్రి సమాచారం తెలుసుకున్న సీఐ పెద్దన్న కుమార్ హుటాహుటిన అక్కడకు చేరుకొని మండల అధికారుల సహాయంతో తక్షణ చర్యలు చేపట్టారు. కొట్టుకుపోయిన అప్రోచ్ భాగంలో ఇసుక, కంకరతో నింపి భద్రతా చర్యలు చేపట్టారు. పెనుబల్లి గ్రామస్తులను అప్రమత్తం చేశారు. మండల ఏఈ నాగేందర్, ఎంపీఓ సత్యనారాయణ దగ్గరుండి మరమ్మతు పనులను పర్యవేక్షించారు.

బ్రిడ్జి పరిశీలన ...

కొత్తగూడెంఅర్బన్: కుంగిన పెనుబల్లి పంచాయతీ పరిధిలోని పెనుబల్లి బ్రిడ్జిని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్లతో కలిసి చేరుకుని పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతులు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలు అవసరమైతే కాలినడక మాత్రమే వెళ్లాలని బండ్లు బ్రిడ్జి పై నుండి నడపొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పరమేష్ యాదవ్ ధర్మరాజు, బండి నరసింహ, రుక్మాంగధర్ బండారి, నాయకులు ఎంఏ.రజాక్, యూసుఫ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

నష్టం వివరాల నివేదిక అందజేస్తాం..



సుజాతనగర్: జామతోటను పరిశీలిస్తున్న అధికారులు



పాల్వంచ: వరిని పరిశీలిస్తున్న ఏఓ భాను

సుజాతనగర్: పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని కొత్తగూడెం ఏడీఏ కరుణశ్రీ అన్నారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. రాఘవాపురం, సుజాతనగర్, సింగభూపాలెం గ్రామాల్లో పర్యటించి వర్షానికి దెబ్బతిన్న వరి, మిరప పంటలను పరిశీలించారు. సుజాతనగర్ మండలంలో ప్రాథమిక అంచనా ప్రకారం 1285 ఎకరాల్లో వరి, 166 ఎకరాల్లో మిరప, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నర్మద, ఏఈఓ శరత్ పాల్గొన్నారు.

పాల్వంచ: మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు, కొత్తూరు, పేటచెరువు, కుంటినాగులగూడెం తదితర గ్రామాల్లో పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఏవో భాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ రైతులతో మాట్లాడారు. ప్రభుత్వానికి నివేదిక అందించి పరిహారం అందేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాడిశ చిన్నా, సోయం కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

షీ టీంపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న డీఎస్పీ కృష్ణ

కొత్తగూడెంఅర్బన్: మహిళలు, యువతులు, విద్యార్థినులకు షీ టీంపై అవగాహన ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని ప్రతిభ వొకేషనల్ కళాశాలలో ఏహెచ్‌టీయూ, షీటీంపై విద్యార్థులకు జరిగిన అవగహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన కూడా అడ్డుకోవాల్సిన అవసరముందన్నారు. పోక్సో చట్టం, మంచి-చెడు స్పర్శలు, కిడ్నాప్, ఆర్గనైజింగ్ బెగ్గింగ్, యాంటి హుమెన్ ట్రాకింగ్, చైల్డ్‌లైన్-1098, సైబర్ క్రైమ్ తదితర వాటి కోసం విద్యార్థులకు వివరించి, డయల్ 100 ఉపయోగాలను వివరించారు. ఎస్సై జితేందర్, రమాదేవి, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిరంతర కృషి



పాల్గొన్న మున్సిపల్ వివిధ విభాగాల సిబ్బంది (ఇన్‌సెట్) మాట్లాడుతున్న కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తామని, అధికారులు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సజావుగా నిర్వహించినందుకు మునిసిపల్ కమిషనర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ రకంగా సహకరించారో, ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అదే విధమైన సహకారాన్ని అధికారులు, సిబ్బంది అందిస్తూ విధులు నిర్వహించాలని కోరారు. అధికారులు వారికి నిర్దేశించిన విధులను సమయపాలన పాటిస్తూ సకాలంలో నిర్వహించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వారు అన్నారు. ఎన్నికల కోడ్ వలన నిలిపివేయబడిన పనులన్ని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రఘు, డిప్యూటీ ఇంజనీర్ రవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలి



సింగరేణి(కొత్తగూడెం): మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్



ఇల్లెందు: మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య



చుంచుపల్లి: పంటను పరిశీలిస్తున్న నాయకులు



ఇల్లెందురూరల్: పోలారంలో..

సింగరేణి(కొత్తగూడెం): తుపాన్‌తో దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి పరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ కోరారు. కొత్తగూడెంలోని సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలకు తీరని నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈమేరకు అధికారులు వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనాలను రూపొందించాలన్నారు. ఈ నివేదికల ఆధారంగా ప్రభుత్వం రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నాయకులు ఏ.జే.రమేష్, పుల్లయ్య, ఎం.జ్యోతి, నర్సారెడ్డి, బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: రెండురోజులుగా కురుస్తు అకాల వర్షం తుఫాను కారణంగా నియోజకవర్గంలో తీవ్రంగా పంట నష్టం వాటిల్లిందని ప్రభుత్వం కొలువు తీరే క్రమంలో చోటు చేసుకున్న ఈ పరిణామం మీద తొలిసారి దృష్టిసారించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కోరారు. గురువారం ఇల్లెందులోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నష్టం సంభవించిన రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని పంటబీమా అమలు చేయాలని కోరారు. నాయకులు బుర్ర వెంకన్న, ముత్తక్క, బోసు, గాంధీ, శ్రీరాం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన నాయకులు

చుంచుపల్లి: అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని ములుగుగూడెం, అంబేడ్కర్ నగర్, రాంపూర్ గ్రామాల్లో పర్యటించి అకాల వర్షాలను నష్టపోయిన పంటలను పరిశీలించారు. రైతులు అమర్లపుడి అజయ్, పులిచర్ల వెంకటేశ్వర్లు, వేముల మరేశ్వరారావు, వంగా చెన్నరావు,చిల్లపల్లి వెంకటేశ్వరరావు, దోమందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో రైతులతో కలిసి పంట నష్టంను న్యూడెమోక్రసీ బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో నాయకులు గొని నాగేశ్వరరావు, పొడుగు నర్సింహారావు, పూనెం కోటయ్య, చింత ఉదయ్, జోగ కాంతారావు, కల్తి సీతారాములు, వాంకుడోత్ సరోజిని, మంగయ్య, తారాచంద్, భిక్షం, రాంబాబు, భావ్‌సింగ్, మోడెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండల వ్యాప్తంగా దెబ్బతిన్న వరి, పత్తి, మిరప పంటలను ప్రజాపంథా పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి బానోత్ ధర్మా, నాయకులు, బాదావత్ జవహర్ లాల్, బానోత్ వీరు, తోటకూరి నరేష్, కొమ్మినేని కోటయ్య, బానోత్ లచ్చిరామ్, వెంకట్రావు, బాదావత్ సుజాత, చందా, జగదీష్, నునావత్ కుమార్, కల్యాణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: దెబ్బతిన్న పంటలపై సమగ్ర సర్వే నిర్వహించి, జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న వరి, పత్తి, మిరప పంటలను పార్టీ ప్రతినిధి బృందం సందర్శించారు. సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, కోటి, నాగేశ్వరరావు, సకరయ్య పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) నాయకులు..

పట్టణ పరిధిలోని పేట చెరువు, కొత్తూరు, పిల్లవాగు గ్రామాల్లో పంట నష్టం పొలాలను సీపీఐ(ఎంఎల్) నాయకులు పరిశీలించారు. నాయకులు నిమ్మల రాంబాబు, రైతులు తాటి చిన్న, శ్రీను, కుంజా అంజన్‌రావు, ఈసం వెంకటేశ్, పరిమి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: మండలంలో వర్షం వల్ల దెబ్బలతిన్ని పత్తి, మిరప, వరి, మొక్కజొన్న పంటలను నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు, రామచందర్, వినోద్, రమేష్ ,పొట్టయ్య , లక్ష్మి ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత ఎట్టి నరసింహారావు ఆధ్వర్యంలో పాతర్లగడ్డ, మురుట్ల గ్రామాల్లో వరదకు పాడైన పంటలను పరిశీలించారు. వినోద్, పొట్టన్న, సమ్మయ్య, మూతి రాములు, రమేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



జూలూరుపాడు: నేలవాలిన వరిని పరిశీలిస్తున్న ప్రజాపంథా నాయకులు



పాల్వంచ: తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు



టేకులపల్లిలో..